


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,9 మే 2025

8 పేజీలు


### విపత్కర పరిస్థితుల్లో ఉన్నవారికి

# నిస్వార్ధంగా సేవలందించాలి

- ప.గో.జిల్లా ప్రజల దాతృత్వం,సంఘీభావానికి ఈ అవార్డులు నిదర్శనం
- రాష్ట్ర గవర్నర్ అందజేసిన అవార్డులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ నాగరాణి





**విజయవాడ/భీమవరం,మేజర్‌న్యూస్ :** విపత్కరపరిస్థితుల్లో నిస్వార్ధమైన మానవతా సేవలను అందించడానికి ప్రతి ఒక్కరు ముందుండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం, ప్రపంచ తలసేమియా దినోత్సవవేడుకలలో భాగంగా విజయవాడరాజ్ భవన్‌లో నిర్వహించిన వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, ఐ.ఆర్.సి.ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాఖ అధ్యక్షులు ఎస్.అబ్దుల్‌నజీర్‌ద్వారా అవార్డును, గోల్డ్‌మెడల్‌ను జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఏర్పడిన వరదల సమయంలో అత్యుత్తమ సేవలను అందించినందుకు గుర్తింపుగా 2024-25 సంవత్సరానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపిక కాబడి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డును

- తరువాయి 2లో..

### నూతన రైస్‌కార్డులు

# నమోదు చేసుకోండి




- కొత్త కార్డులు, మార్పులు, చేర్పులు, చిరునామా మార్చుకోవచ్చు
- గ్రామ,వార్డు సచివాలయాల నుండి పొందవచ్చు
: మంత్రి పార్ధసారథి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నూతన రైస్ కార్డులు జారీతోపాటు మార్పులు, చేర్పులకు సంబంధించి మొత్తం ఆరు రకాల సేవలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన రైస్ కార్డులు జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్నవారిని తొలగించడం,కార్డులను సరెండర్ చేయడం మొత్తంఆరురకాల సేవలను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇందుకోసం సమీపంలోని గ్రామ,వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించబడిందన్నారు.అదే విధంగా రైస్ కార్డులో తప్పుడు ఆధార్ నెంబర్ సీడింగ్‌ను సరిచేసుకునేందుకు అవకాశం కల్పించబడిందన్నారు. జూన్‌మాసంలో స్మార్ట్‌కార్డు రూపంలో నూతన రైస్‌కార్డులజారీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో మొత్తం

- తరువాయి 2లో..

## శ్రీమహావిష్ణు అలంకరణలో చిన్న వెంకన్న



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న వైశాఖ తిరుకళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి.రెండోరోజు గురువారం ఉదయం ధ్వజారోహణ రాత్రి 9 గంటలకు హంస వాహనంపై స్వామివారి గ్రామోత్సవము ఆలయ అర్చకులు నిర్వహించారు.ఆలయ ముఖ మండపంలో రెండవ రోజు శ్రీ మహావిష్ణువు అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు.భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

### సమన్వయంతో దెందులూరు

# నియోజకవర్గ అభివృద్ధి

- అటవీ శాఖ అధికారులు కొల్లేరు ప్రజల పట్ల మానవత్వం చూపాలి
- సమీక్షలో ఎంపి మహేష్, ఎమ్మెల్యే చింతమనేని,జిల్లా కలెక్టర్, జేసీ







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఎంపి పుట్టా మహేష్ కుమార్,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధికారులకు దిశా,నిర్దేశంచేశారు.గురువారం స్థానిక కలెక్టరేట్‌గౌతమీసమావేశ మందిరంలో దెందులూరు నియోజకవర్గ సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎంపి,ఎమ్మెల్యేతో పాటు,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, అధికారులుపాల్గొన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, ఇరిగేషన్, పశుసంవర్ధకశాఖ, పిఆర్, ఆర్అండ్‌బి, విద్యుత్, రెవిన్యూ, తదితర అంశాలపై ఆయాశాఖల అధికారులతో సుధీర్ఘసమీక్షజరిగింది. ఈసందర్భంగాఎంపి,ఎమ్మెల్యే దెందులూరు నియోజక వర్గ అభివృద్ధిపై లేవనెత్తిన

- తరువాయి 2లో..

### ఎంపీపీ ఎన్నిక నిర్వహించలేకపోతే

# తక్షణం రాజీనామా చేసి వెళ్ళండి

- ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ఇచ్చినా అమలు చేయక పోవడం ఏమిటి ? : జడ్జి
- 12న నోటిఫికేషన్ ఇచ్చి 19న నిర్వహిస్తాం : హైకోర్టుకు తెలిపిన న్యాయవాది



**యలమంచిలి మేజర్,న్యూస్:** యలమంచిలి ఎంపీపీ ఎన్నికకు మే 12 వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చి మే 19 న నిర్వహిస్తామని పూర్తి వివరాలతో గురువారంరాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ కు ఎన్నికల సంఘం తరపు న్యాయవాది వివేక్ చంద్రశేఖర్ తెలుపుతూ అందుకు రాష్ట్ర గవర్నెన్స్ కూడా సహకరించాలని తెలిపారు. అందుకు జిల్లా పరిషత్ తరపున హాజరైన న్యాయవాది కొంతలాఅండ్‌ఆర్డర్ సమస్యఉత్పన్నమయ్యే అవకాశం ఉందని ఆయనకి అధికారుల నుండి వచ్చిన సూచనలలో ఉన్నట్లు తెలుపుచుండగా పిటిషనర్ ఇనుకొండ ధనలక్ష్మితరపు న్యాయవాది పి.ఆర్.కె. అమరేంద్రకుమార్, మరొకపిటిషనర్‌నల్లి సంధ్యారాణి తరపున హాజరైన న్యాయవాది ద్వారంపూడి సావిత్రి కలుగజేసుకుని ఎన్నికల సంఘం తేదీ నిర్ణయించి ప్రకటించగా అధికారులు లా అండ్ ఆర్డర్ సమస్య అని చెప్పి కాలయాపన చేసేటట్టు చూస్తున్నారని కోర్టుకి తెలిపారు. అందుకు ఏకీభవించిన జస్టిస్ ఒకానొక సమయంలో ఎన్నిక నిర్వహించలేనని చెప్తున్న అధికారులు

- తరువాయి 2లో..

# సమన్వయంతో దెందులూరు నియోజకవర్గ అభివృద్ధి

**మొదటిపేజి తరువాయి**

పలు అంశాలపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పందిస్తూ అందుకు సంబంధిం చిన పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులకు దిశా నిర్ధేశం చేశారు.ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎంపి ల్యాడ్స్‌కు సంబంధించి 2014-19 చేపట్టిన పనులకు సంబంధించిన వివరాలు, 2019-24 సంబంధించిన పనులు వివరాలు పై సమీక్షిస్తూ పనులు చేపట్టి అసంపూర్తిగా మిగిలిన పనులను చేపట్టేందుకు ప్రతిపాద నలను సమర్పిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొల్లేరు రైతులు విషయంలో మానవతా ధృక్పధంతో అటవీశాఖ అధికారులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలుఇబ్బంది పడే ఏచర్యలను చేపట్టవద్దని సూచించారు. కొల్లేరుకు సంబంధించి ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో నియోజవర్గ అభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయిల్ పామ్ పంట ప్రోత్సహించేందుకు మొక్కలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్, తదితర సౌకర్యాలు కల్పిస్తే దెందులూరు,ె ఎదవేగి మండలాల్లో 90 శాతం మంది రైతులు ఆయిల్ పామ్ పంట వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేం దుకు నియోజకవర్గం నాలుగు మండలాల్లో 5 వేల ఎకరాల చొప్పున డెమో ప్లాట్లు వేసేందుకు భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ దిశగా ఒక మోడల్‌గా ప్రకృతి వ్యవసాయాన్ని దెందులూరు నియోజకవర్గంలో తీసుకురావాలని సూచించారు. మత్స్యశాఖకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై విస్తృతంగా అవగాహన పరచాలన్నారు. కొత్త సొసైటీలు ఏర్పాటుచేసి ఎస్సీ, ఎస్టీలకు చెరువులు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటే వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. పెదవేగి మండలంలో దుగ్గిరాల, వంగూరు, దొండపాడు, పినకడిమి, జానంపేట, తదితర గ్రామాల్లో సుమారు 23 ఎకరాలు ఇరిగేషన్ స్థలం ఖాళీగా ఉందని, అందుకు సంబంధించి ఎన్‌ఓసి సంబంధిత శాఖ ఇస్తే సిసిఎల్‌ఎ కు ప్రతిపాధనలు పంపి ఇళ్ల స్థలాలకు అవసరమైన భూమిని సమకూర్చే అవకాశం ఉందన్నారు. బి.సి. కార్పోరేషన్ ద్వారా లబ్దిదారులకు అందించవలసిన వివిధ ఉపకరణాల విషయంపై తీసుకున్న చర్యలను విచారణ చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ రోడ్లపై ఆక్రమణలు తొలగించిన చోట వెంటనే విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలన్నారు. పెదపాడు సబ్ స్టేషన్ సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తిచేయాల న్నారు. రొయ్యిలు, చేపల చెరువులకు విద్యుత్ బిల్లుల విషయంలో ఇబ్బంది పెట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల న్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఇళ్ల స్థలాల లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కానివి, ప్రారంభమైనవి లబ్దిదారుల జాబితాలు తయారుచేసి గ్రామ పంచాయితీల్లో ప్రదర్శించాలని సూచించారు. 2014-19 మధ్య ఇళ్లు మంజూరై పేమెంట్ జరగని ఇళ్లకు సంబంధించి నిధులు చెల్లింపుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్,సిపివో వాసుదేవరావు,డిఆర్డిఏ పిడిఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. భీమేశ్వర రావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, పశుసంవర్ధకశాఖ జెడి గోవిందరాజులు, ఎపిఎంఐపి పిడి రవికుమార్, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి సత్యనారాయణ, డ్వామా పిడి కె.వి. సుబ్బారావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్‌ఇ పి.సాల్మన్ రాజు, డిఇఓ యం. వెంకట లక్ష్మమ్మ, పరిశ్రమలకేంద్రం జిల్లా మేనేజరు సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిసివో శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి, బి.సి.కార్పోరేషన్ ఇడి ఎన్.పుష్పలత,ఎస్సీ కార్పోరేషన్ ఇడి ఎం.ముక్కంటి, ఆర్‌అండ్‌బి, పంచాయితీ రాజ్,ఇరిగేషన్ అధికారులతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహాశీల్దార్లు, యంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రైస్‌కార్డులు నమోదు చేసుకోండి

**మొదటిపేజి తరువాయి**

1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయని ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు,80 సంవత్సరాలు పైపడిన వారికి ఈకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెలుసుబాటు కల్పించడంతో సుమారు 6,45,765 మందికి ఈకెవైసి చేయడం జరగలేదన్నారు.

అదే విధంగా ఇప్పటికే 3.94 లక్షల మంది తమ రైస్ కార్డులో మార్పులు, చేర్పులకోసం నమోదుచేసుకోవడం జరిగిందన్నారు. ఈఏడాది జూన్ మాసంలో క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రైస్ కార్డులను జారీచేయడం జరుగుతుందన్నారు. ఏలూరు జిల్లాలో మొత్తం 6,20,146 రైస్ కార్డులు ఉన్నాయని ఈ కార్డుల ద్వారా దాదాపు 17,31,461 మందితమపేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 16,15,078 మంది ఈకెవైసి పూర్తయిందన్నారు.ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు,80 సంవత్సరాలు పైపడిన వారికి ఈకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెలుసుబాటు కల్పించడంతో సుమారు 25,030 మందికి ఈకెవైసి చేయడం జరగలేదన్నారు.

## ఏలూరుకు చెందిన ఇద్దరు క్రికెట్ బుకీలను అరెస్టు చేసిన హైదరాబాద్ పోలీసులు?

**1లాప్ టాప్,4సెల్ ఫోన్లు,రెండుబుక్స్,బెట్టింగ్ ఉపయోగిస్తున్న పలు పరికరాలు స్వాధీనం..వారి వద్ద నుంచి 3. 62 లక్షల నగదు స్వాధీనం**

**హైదరాబాద్,మేజర్‌న్యూస్:** ఐపిఎల్ ప్రారంభం అయినప్పటి నుంచి లక్షలాది రూపాయల లావాదేవీలు చేసినట్టు గుర్తించిన హైదరాబాద్ పోలీసులు.మాదాపూర్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు అరెస్టు చేసిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ నర్సింహ తెలిపిన వివరాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు దత్తాశ్రమం రోడ్డులో నివాసులైన పుట్టపూడి వీర నరసింహరాజు (నీటి వ్యాపారం) అతడి స్నేహితుడు జాగృతుల నర్సింగరావు (ఒక హొండా షోరూంలో వర్కర్ ) ఇద్దరూ ఐపీఎ ల్ ప్రారంభం నుంచి హైదరాబాద్ వచ్చి గాజులరామారం డివిజన్, మహాదేవపురంలో ఇంటిని అద్దెకు తీసుకుని క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పక్కా సమాచారంతో మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నివాసంపై బుధవారం దాడిచేసి అరెస్టు చేశారు. వీరిపై గతంలో అనేక క్రికెట్ బెట్టింగ్ కేసులు ఉన్నట్లు సిఐ నర్సింహ తెలిపారు. కాగా యువతను టార్గెట్ చేసుకుని ఈ బెట్టింగ్ ఉచ్చులోకి దింపుతున్న, వారి జీవితాలు నాశనం చేస్తున్నవారు వివరాలు పోలీస్ శాఖ సేకరించాల్సి ఉంది.

# విపత్కర పరిస్థితుల్లో ఉన్నవారికి నిస్వార్ధంగా సేవలందించాలి

**మొదటిపేజి తరువాయి**

అందుకోవడం నాకు చాలా గర్వకారణంగా ఉందని, ఇందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.రెడ్‌క్రాస్ కష్టకాలంలో ఉన్నవారికి సహాయంచేయడం మనందరికీ తెలిసిందేనన్నారు. నాకు రెడ్ క్రాస్ సేవలుచాలా ఇష్టమని,క్లిష్ట పరిస్థితుల్లో వారి సేవలు వెలకట్టలేని వన్నారు. 8 నెలల క్రితం వరదల సమయంలో నా సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేయడం జరిగిందని,వరదలకు కొన్ని రోజులముందే నేను విధుల్లో చేరడం అది నిజంగా నాకు సవాలుతో కూడుకున్నదని గుర్తు చేసుకున్నారు.క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడి వాస్తవ పరిస్థితులను ముందుగా తెలుసుకోవాలను కోవడంతో ఆ పరిస్థితిని సవాలును స్వీకరించి, వివిధ మార్గాలద్వారా మారుమూల ప్రాంతాలకు కూడా చేరుకోవడం జరిగిందన్నారు. అక్కడ పరిస్థితులు హృదయ విదారకంగా ఉన్నాయని,ప్రజల తక్షణ అవసరాలు ఎక్కువ స్థాయిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం, రెడ్ క్రాస్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక స్వచ్ఛంద సేవకులు,చుట్టుపక్కల ఉన్న ప్రతిఒక్కరి సమన్వయంతో చేసిన ప్రయత్నంతో విస్తృత చర్యలు చేపట్టి పరిస్థితులను చక్కదిద్దడం జరిగిందన్నారు. ఆనాడు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఈరోజు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. విజయవాడ వరద సహాయం కోసం నాపిలుపునకు ప్రతిస్పందిస్తూ పశ్చిమ గోదావరి జిల్లాదాతలు, విద్యార్థులు, పౌరులు వరద బాధితులకు సహాయం చేయడానికి ఉదారంగా విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు.నేను ముఖ్య మంత్రికి అందజేసిన భారీచెక్కు పశ్చిమగోదావరిజిల్లా ప్రజల దాతృత్వం, సంఘీభావానికి నిదర్శనం అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు.ఈఅవార్డు నాఒక్కరిది కాదని, వరదల వల్ల ప్రభావితమైన వారికి సహాయం చేయడానికి, చిన్నా పెద్దా,పెద్దా చేసిన ప్రతి ఒక్కరికీ నేను ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది వారి కృషికి, కరుణకు, అచంచల స్ఫూర్తికి గుర్తింపు అన్నారు.ఈ గొప్ప గౌరవాన్ని నాకు అందించినందుకు ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీరాష్ట్ర శాఖకునేనుహృదయ పూర్వకంగాకృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.ఈ అవార్డును ప్రదానం చేసినందుకు, మీ నిరంతర మద్దతు, నాయకత్వానికి రాష్ట్ర గవర్నర్‌కు కూడా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ అవార్డు ప్రాతినిధ్యం వహిస్తున్న విలువలను నిలబెట్టుకుంటూ, నేను సేవ చేసే అదృష్టం ఉన్న వ్యక్తుల జీవితాలపై సానుకూలశాశ్వత ప్రభావాన్ని చూపడానికి కృషి చేస్తూ అవిశ్రాంతంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నాగరాణి ప్రకటించారు.

## ఎంపీపీ ఎన్నిక నిర్వహించలేకపోతే తక్షణం రాజీనామా చేసి వెళ్ళండి

**మొదటిపేజి తరువాయి**

తక్షణం రాజీనామా చేసి విధుల నుండి వెళ్లిపోవచ్చు అని అన్నారు. అంతే కాకుండా దేశ వ్యాప్తంగా ఎన్నికల సంఘం జనరల్ ఎన్నికలు నిర్వహిస్తుంటే రానటువంటి లా అండ్ ఆర్డర్ సమస్య ఒక మండల ఎంపీపీ ఎన్నిక వల్ల ఉత్పన్నమవుతుంది అని ఎన్నిక నిర్వహించలేననే అధికారులు తక్షణం రాజీనామా చేసివెళ్ళిపోమని ఘాటువ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో పిటీషనర్ల తరపు న్యాయవాదులు కోరం ఉండి 17 మంది ఎంపిటిసి సభ్యులు హాజరైనప్పటికీ ఎన్నిక నిర్వహించలేదని తెలపడంతో పిటీషనర్ల వాదనతో ఏకీభవించిన జస్టిస్ ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఎన్నిక నిర్వహించాలని ఆదేశించారు. అంతేకాకుండా ఎన్నిక ప్రక్రియపై కోర్టు పర్యవేక్షణ ఉంటుంది అని ఆదేశిస్తూ యలమంచిలి ఎంపీపీ ఎన్నిక పిటిషన్‌లను డిస్పోజ్ చేశారు. గత మార్చి 27,28న జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం ఎంపీపీ ఎన్నికను కోరం ఉండటమే కాకుండా మొత్తం 17 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరైనప్పటికీ సరైన కారణం లేకుండా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఎన్నికల అధికారి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.దీంతో వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యులు 12 మంది తరపున ఏనుగువానిలంక ఎంపీటీసీ సభ్యురాలు ఇనుకొండ ధనలక్ష్మీ,చించినాడ ఎంపీటీసీ సభ్యురాలు నల్లి సంధ్యారాణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్‌ను ఆశ్రయించారు.

## తల్లిదండ్రుల ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలి

**జిల్లా ఎస్పీకె ప్రతాప్ శివ కిషోర్**





**ఏలూరు, మేజర్‌న్యూస్ :** పోలీస్ యాజమాన్య పర్యవేక్షణలో నడుపబడుతున్న శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభను ప్రదర్శించారు.ఈ సంవత్సరము పదవ తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించినఅంకెం ఈశ్వరి లక్ష్మి - 572 మార్కులతో ప్రథమ స్థానం,ఇనంపూడి బాల సాగర్-562 మార్కులతో ద్వితీయ స్థానం,పామర్తి నవ్య - 562 మార్కులతో ద్వితీయ స్థానం, షేక్ యూసుఫ్ యోహానా-551 మార్కులతో తృతీయ స్థానం సాధించినవారినిఏలూరు జిల్లా పోలీస్ సూపరిం టెండెంట్ కె.ప్రతాప్ శివకిషోర్ అభినందించారు.విద్యార్థులకు మెమొంట్‌లతో అభినందించిన జిల్లాఎస్పీ.ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.సూర్యచంద్రరావు,స్కూల్ ప్రిన్సిపాల్ స్రవంతి , ఆర్.ఎస్.ఐ నరేంద్ర,వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ సాయిరాం, పాఠశాల అధ్యాపకులు ఈఅభినందన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో కృషి చేస్తే జీవితంలో మంచి స్థాయికి చేరవచ్చు.20 సంవత్సరాల పాటు కృషి చేస్తే,మిగతా 80 సంవత్సరాలు సుఖసంతోషాలతో గడిపే అవకాశం ఉంటుంది. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయసాధనకు శ్రమించాలి అనివిద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేసి, వారి భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు.

## ఏలూరు జిల్లా జిల్లాలో హై అలెర్ట్

**-రంగంలోకి దిగిన ఐజి,ఎస్పి,డిఎస్పి**

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు నగరంలోను,జాతీయ రహదారిలో గురువారం రాత్రి వాహన తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు.వాహన తనిఖీల్లో స్వయంగా పాల్గొన్న ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్, డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ అనుమానాస్పద వాహనాలను వెంటనే సీజ్ చేస్తున్న పోలీసు యంత్రాంగం.

# నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు వసూలు ?

**– సమగ్ర విచారణ జరపాలి**
**: కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సర్పంచ్ నవరత్న కుమారి**



**కైకలూరు,మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయితీలో నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ అనుమతి లేకుండా గ్రామ కార్యదర్శి దిగువ సిబ్బందితో కలిసి లక్షలాది రూపాయలు వసూలు చేసిన సొమ్మును పంచాయితీ ఖాతాలో జమ చేయకుండా సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని సర్పంచ్ ధ్వజమెత్తారు. కైకలూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ మేరీ నవరత్న కుమారి ఒక ప్రకటన ద్వారా ఆమె మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా ది. 20 21 ఎన్నికైన దగ్గర నుండి దళిత మహిళగా ఇప్పటివరకు సక్రమంగా విధులు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తున్నానని తెలిపారు. గ్రామ కార్యదర్శి ఆనందభూషణం బదిలీపై కైకలూరు రావడం మహిళ అని చూడకుండా పలు ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను నివాసము ఉండే రెండవ వార్డులో సుమారుగా 10 కుటుంబాలకు మంచినీటి సరఫరా నిలిపివేయడం ఇబ్బంది పెట్టటం జరిగిందన్నారు. గ్రామ కార్యదర్శి కైకలూరు గ్రామపంచాయతీ పరిధిలో నివాసం ఉండకుండా ప్రతిరోజు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నుండి విధులకు హాజరవుతున్నారని,గ్రామ సమస్యలను పట్టించుకోకుండా తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్యదర్శి పై సెల్ టవర్ సిగ్నల్స్ ఆధారంగా విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానన్నారు. ఈ విషయంపై నూజివీడు డి ఎల్పి ఓ విచారణ అధికారిగా నియమించినారు. ఫిర్యాదు చేసిన విషయానికి సంబంధించి అంశాలను పరిగణలోకి తీసుకొని గ్రామ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ అనుమతి లేకుండా వాటర్ వర్కర్స్ కాంట్రాక్టర్ సిబ్బందితో కలిసి పంచాయతీ పరిధిలోని ఇంటి పన్నులు, కొళాయి కలెక్షన్లు, పంచాయితీ షాపుల అద్దె లు వసూళ్లకు పాల్పడుతున్నారు. లక్షలాది రూపాయలు వసూలు చేయించి ఆ డబ్బును గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయకుండా సుమారుగా 40 లక్షల రూపాయలు పైబడి ఈవో తన సొంత ప్రయోజనాలకి ఖర్చు పెట్టుకుని నిధులు దుర్వినియోగం చేసినారు. అంతేకాకుండా ప్రహరీ గోడ నిర్మాణం, సిసి కెమెరాలు ఏర్పాటు, ఎంపీడీవో ఈవో పి ఆర్ డి రూములు రీ మోడలింగ్ జడ్పీ భవనం ప్రాంగణంలో ప్రత్యేక కట్టడం సిసి రోడ్లో రిటైనింగ్ వాల్స్ పంచాయతీ తీర్మానం లేకుండా ఏర్పాటు చేసినారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి కార్యదర్శి పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.

## ఉపాధి హామీ చట్టంలో సమస్యలు పరిష్కరించాలి




**పెంటపాడు,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నెలకొన్న ఉన్న సమస్యల తక్షణమే పరిష్కార దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కలింగ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పెంటపాడు మండలంలో చింతపల్లి, ముదునూరు, రాచర్ల గ్రామాలలో పని ప్రదేశాలలో ఉపాధి కూలీల కలుసుకొని వారు సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత టెంట్ హౌస్ లేకపోవడం,ప్రాథమిక చికిత్స సంబంధించిన మెడికల్ కిట్లు లేకపోవడం, పనిముట్లు కేటాయించక పోవడం, సమ్మర్ అలవేన్స్ నిధులు ఇవ్వకపోవడం, పనిచేసిన శ్రామికులకు బకాయలు సకాలంలో ఇవ్వకపోవడం ఇతర సమస్యలు వలన కార్మికులు తీవ్ర ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టానికి కేటాయించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర రంగాలకు మళ్లించడం వల్ల ఉపాధి కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం తాడేపల్లిగూడెం నియోజవర్గ నాయకులు దిద్దే నాగేశ్వరావు హాయ్ రాజు కే శ్రీనివాస్ ఆ గ్రామాల కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆక్సిజన్ జిమ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ నాయకర్, కొత్తపల్లి



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మితమైన ఆక్సిజన్ జిమ్ ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,మాజీ మంత్రి కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకిరామ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం వ్యాయామ ప్రాముఖ్యతను వివరించారు. ఈ జిమ్ యువతకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన,తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాలుపై ట్రాన్స్ జెండర్లు అవగాహన కలిగి ఉండాలి





**– ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : న్యాయ సేవాధికారి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతివారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు ట్రాన్స్ జెండర్స్ కు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి చట్టాలపైన అవగాహన కలిగించాల్సిన బాధ్యత న్యాయ సేవాధికార సంస్థలపైన ఉందని,అందులో భాగంగా గురువారం ట్రాంజెండర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించామని తెలియజేశారు. సమాజంలో స్త్రీ, పురుషులతో సమానంగా ట్రాన్స్ జెండర్స్ కూడా సమాన హక్కులను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని,అందరితో సమానంగా సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు. వీరికి వసతి,రేషన్,వైద్యం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమాజంలో కొంతమంది ప్రజలు, అధికారులు తమను వేధిస్తున్నారని వీరి నుండి రక్షణ కల్పించాల్సిందిగా తమ దృష్టికి తీసుకువచ్చారని,మీకు అండగా ఉంటామని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు బరోసానిచ్చారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల అదనపు డైరెక్టరు బి.రామ్ కుమార్,చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.యన్.వి.మునీశ్వర రావు,మాస్టర్ ట్రైనరు పి.రత్నరాజు, ఎక్కువ సంఖ్యలో ట్రాన్స్ జెండర్స్, తదితరులు పాల్గొన్నారు.

## కర్రసాము శిక్షణను సందర్శించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పల నాయుడు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు శాంతినగర్ 9వ రోడ్డు చివరన హనుమాన్ కర్రసాము శిక్షణ శిబిరం కమిటీ వారు వేసవి సెలవులను పురస్కరించుకొని 35 రోజులపాటు పిల్లలకు ఉచితంగా కర్రసాములో విద్యను నేర్పిస్తున్నామని శిబిరం అధ్యక్షులు రెడ్డి చిన్న వెంకన్న తెలిపారు. గత బుధవారం శాంతినగర్ 9వ రోడ్డు లో ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరం కమిటీ వారి ఆహ్వానం మేరకు గురువారం ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు శిబిరాన్ని సందర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 35 రోజుల పాటు ఔత్సాహికంగా ఉన్న చిన్నారులకు, పిల్లలకు ఉచితంగా కర్రసాములో చిన్న వెంకన్న గురు వు పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. అందుకు గాను ముందుగా ఈ శిబిరం అధ్యక్షులు రెడ్డి చిన్న వెంకన్నకి అభిన ందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈవేసవి సెలవుల్లో బాలబాలికలు, యువతి యువకులు తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి ఈ సదావకాశాన్ని సద్వినియోగ పరచుకోవా లని రెడ్డి అప్పల నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీరంకి పండు, కొండేటి రమేష్, హనుమాన్ కర్రసాము సభ్యులు ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, భోంస్లే ప్రశాంత్ ,బంగారు నాయుడు,మాధవ్, ఉమా, కర్రీ వర్ధన్, వీరబాబు, పవన్, సౌజన్య, మయూరి, కొండేటి రమేష్,వెంకట్ భారీ సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## నేడు శాంతినగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** శాంతినగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి కట్టా సుబ్బారావు తోట ఫీడర్‌కు వార్షిక మరమ్మతుల నిమిత్తం ఈనెల 9వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని కారణంగా కట్టాసుబ్బారావు తోట,జేవియర్ నగర్,శాతవాహన నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని అంబేద్కర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజలపై విద్యుత్ భారం వేసే యాక్సిస్ ఒప్పందాన్ని రద్దు చేయాలి

**– చేతి వృత్తిదారుల కమిటీ నేతలు ఆదిశేషు, వెంకట కృష్ణరావు డిమాండ్**

**ఏలూరు, మేజర్ న్యూస్ :** యాక్సిస్ ఒప్పందా దాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఏలూరు జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు,కో – కన్వీన ర్ ఆగోళ్ల వెంకటకృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలపై పదే ళ్లపాటు రూ.15 వేల కోట్లు భారం వేసే ఒప్పందాన్ని విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్ ఆమోదించడం అన్యాయమని తెలిపారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు చట్టం 2003లోని 108వ సెక్షన్ ప్రయోగించడం దారుణ మని వారు పేర్కొన్నారు. యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ నుండి విద్యుత్‌ను యూనిట్‌కు రూ 4.60 చొప్పున కొనుగోలు చేసేందుకు ఏపీఎస్ పీడీసీఎల్ చేసుకున్న ఒప్పందాన్ని ఆమోదిస్తూ ఏపీ ఈ ఆర్ సిఆర్ శనివారం జారీ చేసిన ఉత్తర్వులను ప్రస్తావించారు. పాతికేళ్ల పాటు 400 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ద్వారా యాక్సిస్ కంపెనీకి రూ.15 వేలకోట్లు పైగా లబ్ధి కడుగుతుందని,గతంలో టిడిపి ప్రభు త్వం ఉన్నప్పుడే 2018లో ఈ దోపిడీకి ప్రయత్నించగా ప్రభు త్వం మారిన తర్వాత కోర్టు చుట్టూ తిరిగిందని తెలిపారు. ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక యాక్సిస్ కంపెనీ పాత ప్రతి పాదనను డిస్కమ్ ఆమోదించిందని వారు వివరించారు. రాష్ట్ర ప్రభు త్వం విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 108 క్రింద రిఫర్ చేయడం ద్వారా ఏపీ ఈ ఆర్ సి కూడా ఆమోదముద్ర వేయాల్సిన తప్పని పరిస్థితి కల్పించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలపై 15 వేల కోట్లు భారం మోపి యాక్సిస్ కంపెనీకి కట్టపెట్ట టానికి టిడిపి ,కూటమి ప్రభుత్వం ఈఒప్పందాన్ని ఎంత మాత్రము ఆమోదించ రానిదని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని, అందుకోసం ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని, నిరసన తెలపాలని ఆదిశేషు, కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి





## – ఇంచార్జ్ యం.పి.పి గొల్లపల్లి శ్రీనివాస రావు

**యలమంచిలి,మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశమునకు ఇన్ఛార్జ్ ఎంపిపి గొల్లపల్లి శ్రీనివాస రావు అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి వెళ్ళినప్పుడు, ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులైన ఎంపీటీసీలకు సర్పంచులకు సమాచారం ఇవ్వాలని ఆయా సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు కనీసం ఇటువంటి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలను నిర్వహించడం సబబు కాదన్నారు ప్రోటోకాల్ పాటించని వారిపై జిల్లా కలెక్టర్కి ఫిర్యాదు చేస్తామన్నారు అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు వేస్తున్న సిసి రోడ్లు నిర్మాణంలో ఏవైనా కరెంటు స్తంభాలు గాని పోల్స్ గాని అడ్డు వస్తే వాటిని తొలగించాలని సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులకు సూచించారు కరెంట్ స్తంభాలు, పోల్స్ని తొలగించే సమయంలో ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు ఏవో సిహెచ్ దేవి, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు మాట్లాడారు. అనంతరం వివిధ శాఖల అభివృద్ధి పనులు పై అధికారులు ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రంధి పవన్ కుమార్, ఎంపీడీవో ప్రేమా న్విత ఎంపీటీసీలు ఇనుకొండ ధనలక్ష్మి,జిల్లెల్ల రత్నం రాజు,సర్పంచులు తాళ్ళ నిమ్మకాయల రామకృష్ణ, వినుకొండ రవి నాగరాజు, ,కొండేటి జీవరత్నం, పాలంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలోని పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

## – గోరుముచ్చు నాంచారయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అరుణ్



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** గిరిజన ప్రాంతంలోని పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందని అల్లూరి గోరుముచ్చు నాంచారయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జి అరుణ్ అన్నారు. మండలంలోని రెడ్డి గణపవరం గ్రామంలో విజయవాడ హెల్ప్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి, గోరుముచ్చు నాంచారయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. ట్రస్ట్ సభ్యురాలు జి నీలిమ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రవి శిబిరాన్ని ప్రారంభించారు. గోరుముచ్చు నాంచారయ్య ట్రస్ట్ చైర్మన్ జి అరుణ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాటు వైద్యానికి స్వస్తి పలికి అత్యాధునిక వైద్య సదుపాయాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని హెల్ప్ హాస్పటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక పెద్దలు గద్దె లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పి మంగరాజు,జి పవన్ కళ్యాణ్ ,బొమరాజు సత్యనారాయణ రాజు, సర్పంచి తెల్లం జయమ్మ,ఎల్లం ప్రసాదు,పర్సా జలపాలు,పూనెం దుర్గారావు, ముళ్ళపూడి హర్ష, గురజాల వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ప్రభుత్వం





## – ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేస్తూ వస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇదేసమయంలో ప్రజాహితమే కూటమి ప్రభుత్వ అభిమతమనే విషయాన్ని ఉద్యోగులు కూడా గ్రహించాలని సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గురువారం ప్రజావినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఇదేక్రమంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వార్డు సచివాలయాల్లో పనిచేస్తోన్న అడ్మిన్లు తమ సమస్యలను ఎమ్మెల్యే బడేటి చంటి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలను సావధానంగా తెలుసుకున్న ఆయన వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చిస్తానంటూ భరోసా కల్పించారు. అలాగే స్థానిక 2వ డివిజన్ టిడిపి నూతన కమిటి ఎమ్మెల్యే చంటిని మర్యాదపూర్వకంగా కలుసుకుంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసమస్యలతో పాటూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. ఈ విషయంలో ఎవరైై అధైర్యపడాల్సిన అవసరం లేదని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు నూతన ట్రస్ట్ బోర్డులు

## : కమిషనర్ రామచంద్ర మోహన్

**నరసాపురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోనిపలు దేవాలయాలకు నూతన ట్రస్ట్ బోర్డులు ఏర్పాటు కు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ కే రామచంద్ర మోహన్ తెలిపారు. నరసాపురంలో గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. లక్ష్మణే శ్వరంలోని శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి, పట్టణంలోని అమరేశ్వర స్వామి, ఆది కేశవ యంబర్మన్నారు స్వామి, రాజగోపాల స్వామి, కపిల మల్లేశ్వర స్వామి, జగన్నాథ స్వామి దేవాలయాలకు నూతన ట్రస్ట్ బోర్డులు నియమిస్తామన్నారు. మండలంలోని కొప్పర్రు గ్రామం శ్రీ సీతారామ స్వామి, మొగల్తూరు మండలం కేపీ పాలెం లోని రాజగోపాల స్వామి దేవాలయాలకు కొత్త నియామకాల చేపడతా మన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 20 రోజుల్లోపు దరఖాస్తులు అందజేయాలని కమిషనర్ కోరారు.

# నిత్యాన్నదాన ట్రస్ట్కు రూ.1లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:** శ్రీ ఒకుళ మాతా నిత్యాన్నదాన ట్రస్టుకు గురువారం ఉదయం భీమవరం పట్టణానికి చెందిన పోలిశెట్టి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు రూ 1,00,116/- లు విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి విరాళాన్ని అందజే శారు.దాతకు ఆలయ సూపరింటెండెంట్ హైగ్రీవాచార్యులు స్వామి వారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి బాండు పత్రాలను ప్రసాదాలను అందజేసి అభినందనలు తెలిపారు.

# ఆపరేషన్ సింధూర్ అభినందనీయం

## : బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ భారతదేశంలో అమాయకుల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదేశం పాకిస్తాన్ లోని ఉగ్రశిబిరాలను ధ్వంసం చేసి100 మంది ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర్తో మట్టుబెట్టి గట్టి హెచ్చరిక చేసిన నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ప్రపంచదేశాలు మద్దతు తెలిపాయని బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి పేర్కొన్నన్నారు. తాడేపల్లిగూడెం బిజెపి కార్యాలయం లో గురువారం నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో శ్రీదేవి మాట్లాడారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ఎన్డిఎ ప్రభుత్వం దేశ సైనిక శక్తి సామర్థ్యలను ప్రపంచానికి చాటి చెప్పిందని కొనియాడారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ పాకిస్తాన్కు తగిన బుద్ధిచెప్పేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి, చేపట్టిన ఆపరేషన్ సింధూర కు ప్రతి భారతీయుడు మద్దతునిచ్చారని పేర్కొన్నారు. బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్రి ప్రభాకర బాలాజీ మాట్లాడుతూ భార్యల ఎదుటే భర్తలను ఉగ్రవాదులు కాల్చి చంపి ఆ మహిళల పసుపు, కుంకాలు తుడిచివేసిన ఉగ్రవాదముష్కరులకు పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర పేరిట సైనిక చర్యలు చేపట్టిందని తెలిపారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదపోలు వీర రాఘవులు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి నగేష్,బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కంచిమర్తి నాగేశ్వరరావు, గూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్,పెంట పాడు మండల అధ్యక్షులు దత్తు ప్రసాద్, నియోజవర్గ కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముత్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 20న 4 లేబర్ కోడ్‌లు రద్దుకు డిమాండ్ చేస్తూ సార్వత్రిక సమ్మె

### – కార్మిక సంఘాల జిల్లా సదస్సు పిలుపు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం ద్వారా కార్మిక హక్కులను హారించిందని కార్మిక సంఘ నాయకులు కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా వ్యతిరేకించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ మే 20 తేదీన దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను ఏలూరు జిల్లాలో జయప్రదం చేయడం కోసం గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో కార్మిక సంఘాల జిల్లా సదస్సు జరిగింది. సదస్సుకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు ఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా కార్యదర్శి బద్దా వెంకట్రావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విడనాడాలి డిమాండ్ చేశారు. మే 20 తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని నాయకులు కోరారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి ప్రయత్నిస్తుందని బండి వెంకటేశ్వరరావు,డిఎన్ వి డి ప్రసాద్, ఎస్ రామ్మోహన్ రావు ప్రభుత్వ చర్య వారు ఖండించారు. మే 20వ తేదీ సమ్మెకు ఇప్పటినుంచే కార్మిక సంఘాలు కార్మికులకు తెలియజేస్తూ సమ్మె ప్రాముఖ్యతను ప్రజ లకు వివరిస్తూ సమ్మె జయప్రదానికి కృషి చేయాలని వారు పిలుపుని చ్చారు. సదస్సు ముందుగా కాశ్మీరులో ఉగ్రదాడిలో మరణించిన దేశ పౌరులకు సంతాపం తెలిపింది. సదస్సుకు ఏ ఐ టి యు సి జిల్లా సహాయ కార్యదర్శి ఏ. అప్పలరాజు స్వాగతం పలకగా సిఐటియు నాయకులు జె. గోపీ వందన సమర్పణ చేశారు. సదస్సులో సిఐటియు నాయకురాలు కె విజయలక్ష్మి పాల్గొన్నారు.

# రవాణా వాహనాలపై 115 కేసులు నమోదు: రూ.7.53లక్షల జరిమానా



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రవాణా వాహనాలకు చెల్లించ వలసిన పన్ను గడువు ఏప్రిల్ 30వ తేదీతో ముగిసినప్పటికీ,కొందరు రవాణా వాహన యజమానులు త్రైమాసిక పన్ను చెల్లించకుండా వాహనాలను రహదారులపై తిప్పుతున్నారని డీటీసీ షేక్ కరీమ్ తెలిపారు. ప్రత్యేక తనిఖీల్లో భాగముగా ఈ నెల 1వ తేదీ నుంచి నేటి వరకు రవాణా వాహనాలపై 115 కేసులు నమోదు చేసి, 7.53 లక్షల రూపాయలను అపరాధ రుసుముగా విధించినట్లు ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ అన్నారు. జిల్లాలోని వాహన తనిఖీ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా పన్ను చెల్లించని రవాణా వాహనాలపై అపరాధ రుసుము విధించడంతో పాటూ, వాహనాన్ని సీజ్ చేస్తామని ఆయన అన్నారు. వాహనంపై కేసు నమోదు చేస్తే పన్నుతో పాటూ 200 శాతం అదనంగా చెల్లించాల్సి వస్తుందని, స్వచ్ఛందంగా పన్ను చెల్లించినట్లయితే పన్నుతో పాటూ 50 శాతం మాత్రమే అదనంగా చెల్లిస్తే సరిపోతుందని కరీమ్ అన్నారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని, రవాణా వాహనాలకు క్రమం తప్పకుండా టాక్స్, భీమా చెల్లిస్తూ, పర్మిట్, పొల్యూషన్, ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని అయ న వాహన యజమానులను కోరారు.ఈ తనిఖీలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌లు జగదీష్ నెహ్రూ ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు విస్తరణ






### – జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ మాగంటి ప్రసాద్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం,ప్రపంచ తలసేమియా దినోత్సవం వేడుకలను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ మాగంటి ప్రసాద్ తెలిపారు. ముందుగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ విగ్రహానికి డాక్టర్ మాగంటి ప్రసాద్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ మాగంటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న అతిపెద్ద మానవతావాద సంస్థ రెడ్ క్రాస్ సొసైటీ అని, సుమారు 1 కోటి 60 లక్షల మంది రెడ్ క్రాస్ వాలంటీర్లు, సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు.

జిల్లాలోని రెడ్ క్రాస్ సేవలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సహకారంతో మరింత విస్తృతం చేస్తామని, ప్రతి మండలంలోనూ రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ లను ఏర్పాటు చేస్తున్నామని,తల సేమియా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి చిన్నారులకు అవసరమైన రక్త పరీక్షలను రెడ్ క్రాస్ ల్యాబ్‌లో చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలను పెంచి తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా చిన్నారులకు ఎక్కువ మందికి రక్త మార్పిడి జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేలా 2025 – 26 సంవత్సరంలో పాఠశాలలో ,కళాశాలల విద్యార్థులను పెద్ద ఎత్తున జూనియర్, యూత్ రెడ్ క్రాస్ విభాగాలలో నమోదు చేయిస్తామన్నారు.

అనంతరం బ్లడ్ సెంటర్లోని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి,రెడ్ క్రాస్ వాలంటీర్లతో ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఫైర్ స్టేషన్ మీదగా రెడ్ క్రాస్ మరియు తల సేమియా వ్యాధిపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. రెడ్ క్రాస్ రక్తమార్పిడి కేంద్రంలోని రక్త మార్పిడి చికిత్స పొందుతున్న 15 మంది తలసేమియా చిన్నారులకు పండ్లను,ప్రోటీన్ పౌడర్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ జె.సత్యనారాయణ రాజు, ట్రెజరర్ ఎన్.బ్రహ్మానందం, డాక్టర్ వం ప్రసాదరావు, కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు,మునగాల మురళీకృష్ణ, ఎంవివి నాగేశ్వరరావు, మోటేపల్లి చంద్రశేఖర్, మేతర అజయ్ బాబు,కొత్తగుండు శ్రీనివాస్, పెనుమత్స శ్రీరామరాజు, బొల్లా లక్ష్మీనారాయణ, మానవతసభ్యులు,రెడ్ క్రాస్ ఏఎన్ఎం విద్యార్థినీలు, సిఆర్ రెడ్డి ఫార్మసీ, మరియు నర్సింగ్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# మా సర్టిఫికెట్‌లు మాకివ్వండి

### – నోవా కాలేజీ ఎదుట పూర్వపు విద్యార్థుల ఆందోళన



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం వేగవరం నోవా కాలేజీలో పూర్వపు విద్యార్థుల ఆందోళన చేపట్టారు. డిఎస్‌సి దరఖాస్తు కోసం తమ సర్టిఫికెట్ ఇవ్వాలంటూ సుమారు 35 మంది పూర్వపు విద్యార్థుల ఆందోళన చేశారు. సర్టిఫికెట్‌లు ఇవ్వకుండా నోవా కాలేజీ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది అంటూ ఆరోపణలు చేశారు. తమ సర్టిఫికెట్లు ఉన్నాయి లేదు అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా కాలేజీ చుట్టూ తిరుగుతున్న యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. ప్రభుత్వం ప్రారంభించిన డిఎస్‌సి కోసం దరఖాస్తు చేసుకొనేందుకు సర్టిఫికేట్‌లు ఇవ్వట్లేదు అంటూ పూర్వపు విద్యార్థుల ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వపు విద్యార్థులలో గర్భిణిలు,బాలింతలు ,చిన్నారుల తల్లులు ఉండడం గమనార్హం.

# ధర్మ పరిరక్షణే ఎమ్మెల్యే ధర్మరాజు లక్ష్యం

### – ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామంలో ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు చే నూతనంగా నిర్మించిన ఆలయంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి,రాజశ్యామల, గరుడ, ఆంజనేయ, వినాయక,శ్రీ భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. దేవతామూర్తులను దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో అద్వితీయంగా, కొనసాగుతున్న యాజ్ఞ యాగాదులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సందర్శించి,ఎంతో భక్తితో, ప్రజా సంక్షేమం కాంక్షిస్తూ, ఆలయ నిర్మాణం చేపట్టి,యజ్ఞ యాగాలు నిర్వహిస్తూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న పత్సమట్ల ధర్మరాజు దంపతులను చింతమనేని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.

# ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు చెన్నకేశవులకు సన్మానం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావ్ అంబేడ్కర్) రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏలూరు విచ్చేసిన సందర్భంగా ఏలూరు కొత్త రోడ్లో గల నవసమాజ్ సొసైటీ కార్యాలయంలో దాసరి చెన్నకేశవులను సన్మానించారు ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లా డుతూ ఈనెల 25న మంగళగిరిలో హాయ్ ల్యాండ్ ఎదురుగా పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని అంబేడ్కర్ మనుమడు యశ్వంత్ అంబేడ్కర్ ప్రారంభిస్తారని,కనుక అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేతల రమేష్ బాబు, పల్లెం ప్రసాద్ ,దాసరి నాగేంద్ర కుమార్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్





**– నెల రోజుల్లో చింతలపూడి నియోజకవర్గంలో ఏర్పాటు**
**– ఎంపి పుట్టా, ఎమ్మెల్యే రోషన్,**
**జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,జెడ్పి చైర్ పర్సన్ పద్మశ్రీ**

**చింతలపూడి,మేజర్‌న్యూస్:** ప్రతీ ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపదంలో నిలిపే ందుకు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ఏలూరు జిలాల్లోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ ఎంఈ పార్క్‌ను నెలకొలుపు తామని పార్లమెంట్ సభ్యులు పుట్టామహేష్‌కుమార్ చెప్పారు. చింతలపూడి మండలంపట్టాయగూడెంలో 70ఎకరాలలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎంఈ పార్క్ పనులకు గురువారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌లతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని వ్యవసాయంగానే కాక పారిశ్రామికంగా అభివృద్ధిలో నిలిపేందుకు ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్ నెలకొల్పి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. జిల్లాను పారిశ్రామికా భివృద్ధిలో అధికారుల పాత్ర ప్రశంసనీయమని, ముఖ్యమంత్రి సూచనలతో పరిశ్రమల స్థాపనకు చర్యలను తీసుకుని ,దాదాపు 4 వేల ఎకరాలతో ల్యాండ్ బ్యాంకు ను ఏర్పాటుచేశాం న్నారు. ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదన చేసిన వెంటనే చింతలపూడి నియోజకవర్గంలో రికార్డ్ సమయంలో నెలరోజులలో 70 ఎకరాల భూమిని గుర్తించడం, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి అనుమతులు వచ్చేలా చేయడం అభినందించదగిన విషయమన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేసే అధికారులు, ప్రజాప్రతినిధుల టీం ఉండడం గొప్ప విషయమన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు కోరిన వెంటనే నెలరోజులలోగా భూమి కేటాయింపు, ప్రభుత్వం నుండి అనుమతులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధిపథంలో నిలుపుతానన్నారు. గత సంవత్సర కాలంలో చింతలపూడిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎంఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటు ద్వారా నియోజకవర్గంలో యువతకు మరింత ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చన్నారు. 45 కోట్ల రూపాయలతో రహదారులు నిర్మించామని,8 కోట్ల రూపాయలతో నిర్మించామని, 22 కోట్ల రూపాయలతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేపట్టామన్నారు. 13.62 కోట్ల రూపాయలతో చెరువులు, కాల్వలు మరమ్మత్తులు చేపట్టామన్నారు. 20 కోట్ల రూపాయల నాబార్డ్ నిధులతో జిల్లా పరిషత్ రోడ్లు నిర్మించామని, 2 కోట్ల రూపాయలతో సంక్షేమ వసతి గృహాలు మరమ్మత్తులు చేశామని, చింతలపూడి ఏరియా ఆసుపత్రిలో మరింత మెరుగైన సేవలందించే దిశగా అభివృద్ధి చేశామన్నారు. చింతలపూడి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ విధానం కొద్దీ రోజుల్లోనే ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ స్మరన్ రాజ్, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ బాబ్జి, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, సర్పంచ్ వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణేశ్వరరావు, ప్రముఖులు ముత్తారెడ్డి, దాసరి శేషు, ప్రభృతులు పాల్గొన్నారు.

# తల సేమియా సేవలను సద్వినియోగం చేసుకోవాలి





**భీమవరం,మేజర్ న్యూస్ :** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం,ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా గురువారం ఐ.ఆర్.సి.ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాయలం బ్లడ్ బ్యాంక్ కేంద్రం నందు ఏర్పాటు చేసిన ఆరు పడకల తలసేమియా డే కేర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదానం చేసిన యుఎన్ఓ ఫీడ్స్ కంపెనీ సిబ్బందికి సర్టిఫికెట్లను అందజేశారు. తల సేమియా సెంటర్ సేవలకు ఒక్కొక్క లక్ష చొప్పున విరాళం అందించిన దాతలు తిరుపతి రాజు, కె.రాధాకృష్ణ మూర్తిలను జిల్లా కలెక్టర్ సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో తల సేమియా సేవలను విస్తృతం చేయాలని అన్నారు.

జిల్లాలో సుమారు 35 నుండి 40 మంది వరకు తల సేమియా పిల్లలు ఉన్నారని, వారికి వారానికి రెండు రోజులు చొప్పున మంగళ, శుక్రవారాలలో ఉచిత సేవలను అందజేయడానికి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.మౌనిక ముందుకు రావడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు. వీరు ఇంతకు ముందు ఢిల్లీలోని గంగారం హాస్పిటల్లో కూడా వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ ఎం ఎస్ వి శివ రామభద్రిరాజు, వైస్ చైర్మన్ కె.కనకరాజు,డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతా బాయి,యుఎ న్ఓ ఫీడ్స్ అధినేత కే.రాధాకృష్ణ మూర్తి, ఐ ఆర్ సి ఎస్ సెక్రటరీ జిఎంకే కృష్ణారావు, సీనియర్ కోఆర్డినేటర్ ఎస్ మల్లేశ్వరరావు, మెడికల్ అధికారులు డాక్టర్ ఎన్ రామరాజు, డాక్టర్ శివ, డాక్టర్ కాంతేటి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 10వ రోజు జిల్లా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు 'సమ్మర్ ఓరియంటేషన్ తరగతులు'10వ రోజు సంధర్భంగా వినోద భరితంగా సాగుతోన్నాయి. ఈ శిక్షణ తరగతులను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్.శేఖర్ బాబు గురువారం పరిశిలించారు. ముందుగా విద్యార్థుల చేత గ్రంథాలయ సిబ్బంధి పుస్తకపఠనంలో నీతికథలను చదివించుట, కదల్లోని నీతిని వివరించుట జరిగింది. అనంతరం రిసోర్స్ పర్సన్ కె.తరుణ్ విద్యార్థులకు ఫిజికల్సైన్స్ అండ్ న్యాచురల్ సైన్స్ అంటే ఏమిటి (ఎన్ఎస్) మొక్కలు, హార్మోన్స్, అహార పదార్థాలు, క్రమశిక్షణ (పిఎస్) స్టాటిక్స్, డైనమిక్స్, ఫోర్స్, యూనిట్లు, ఉష్ణోగ్రత ఇతరములు పై శిక్షణ ఇచ్చారు. అనంతరం రిసోర్స్ పర్సన్ డి.శ్రీవల్లి విద్యార్థులకు రంగురంగుకాగితాలతో (పేపరు క్రాఫ్టలు) గ్రీటింగ్స్ తయారుచేయడంపై శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్ పి.శంకర్ డ్రాయింగ్ శిక్షణతరగతులను కోనసాగించుచున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు,అసిస్టెంట్ లైబ్రేరియన్ విటి.సందీప్ కుమార్,ఎమ్ డి అస్లాంపాషా, విద్యార్థులు,తధితరులు పాల్గొన్నారు.

## అడవుల పరిరక్షణ కొరకు కృషి చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అడవుల పరిరక్షణ కొరకు జిల్లా ఆటవీ శాఖ అధికారి శుభంకు బంజారా భజరంగీ భేరి సంఘం తరుపున భూక్యా నాగరాజు నాయక్, జరభల వెంకట కృష్ణ ప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. అడవులను కొంతమంది దుండగులు విచ్చలవిడిగా తగుల పెట్టడం వలన, అక్రమంగా నరికి వేయడం వలన జిల్లాలో అడవులు చాలా వేగంగా అంతరించిపోతున్నాయని, జీవ సమతుల్యత దెబ్బతింటున్నదని, పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయని అడవుల పరిరక్షణ కొరకు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అవేర్నెస్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. సామాజిక బాధ్యతలో భాగంగా అడవులను పెంచడం కోసం వర్షాకాలంలో బంజారా భజరంగి భేరి సంఘానికి అటవీ శాఖ నుండి విత్తనాలు,మొక్కలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పై విషయాల పట్ల జిల్లా అటవీ శాఖ అధికారి శుభం సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అడవుల పరిరక్షణపై అవగాహన క్యాంపులు పెడతామని,అడవుల రక్షణ ఉద్యమంలో ముందుకొచ్చిన సామాజిక సేవా సంఘాలకు కావలసిన మొక్కలు అటవీ శాఖ నుండి అందిస్తామని అన్నారు.

## యేసు క్రీస్తు సర్వశక్తి గల దేవుడు

**– ప్రార్థనా సభలను ప్రారంభించిన ఈదా దైవ వర ప్రసాద్**



**యలమంచిలి, మేజర్ న్యూస్ :** మండలంలోని చించినాడ గ్రామంలో పెద దళిత పేటలో మూడు రోజులపాటు జరగనున్న క్రైస్తవ సభలను ఉజ్జీవ ప్రసంగీకులు ఈదా దైవ వర ప్రసాద్ బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ సభలలో మొదటి రోజు దైవ వర్తమానాన్ని శ్రీకాకుళంకు చెందిన బ్రదర్ పిఎ స్వామి మాట్లాడుతూ పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ లోనిఎల్సద్దాయ్ అనే మాటకు అర్థాలు వివరించారు. ఆయన సర్వశక్తి గల దేవుడు అని బోధించారు సరిపోయిన వాడు,నీడనిచ్చేవాడు, పోషించువాడు,తృప్తి పరచవాడు అని వివరించారు. రెండో రోజు బ్రదర్ పి సుధాకర్ బాబు ( విజయవాడ ) దేవుని వాక్యాన్ని వివరించారు. పాలకొల్లు సన్నీ ఆర్కెస్ట్రా బృందం సంగీత్ సంగీతాన్ని అందించగా చించినాడు యూత్ స్త్రీలు ఆలా పించిన క్రైస్తవ భక్తి గీతాలు విశేషంగా అలరించాయి ఈ కార్యక్రమంలో జీడిఎం సంఘ నాయకులు ఏ.పీ.పీ. కుమార్, చించినాడ యేసుకృపా సువార్త సంఘాల అధ్యక్షులు బ్రదర్ విప్పర్తి రామారావు వీకే దాస్, కె పౌల్ రాజు, స్థానిక సంఘ కాపరి వినయ్ ప్రసాద్ జీడి యం సంఘ పెద్దలు, యూత్, స్త్రీల సమాజం తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి




## - ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** సామాన్యుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ముందుకెళ్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. గత వైసిపి హయాంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల్లో కూడా స్కామ్‌లు చేసిన నాయకులు ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. ప్రజా రంజక పాలన అందిస్తూ ప్రజా ప్రభుత్వంగా కూటమి ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న 23 మంది బాధితులకు 17లక్షల 72వేల 581 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందించి, వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవల పరిధిలోనికిరాని అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతోన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులతో కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. వారి కుటుంబాలకు కొండ ంత అండగా నిలుస్తోందన్నారు. ఇదిచూసి ఓర్వలేకే వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నారంటూ మండిపడిన ఎమ్మెల్యే చంటి. గత ఐదేళ్ళలో పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ పాదయాత్రల పేరుతో ఏం చేయాలనుకుంటు న్నారని ప్రశ్ని ంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటలకు మద్దతు ధరలు గ్యారంటీ చట్టం తేవాలి

**- అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం హామీ అమలు చేయాలి**

**- 20న రాస్తారోకోలు,నిరసన ప్రదర్శనలు**



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం రైతుల పంటలకు మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తేవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20 వేలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురువారం కైకరంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మికులు సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నారని, ఈ సమ్మెకు మద్దతుగా గ్రామీణ ప్రాంతాల్లో రైతు సంఘాలు, కౌలు రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై నిరసన ప్రదర్శనలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల పరం చేస్తోందని విమర్శించారు. ఆ దేశ రైతాంగం అశేష త్యాగాలతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయించగలిగిందని గుర్తు చేశారు. ఈనెల 20న జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావే శంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతు మంత్రి రామానాయుడు





**దాళ్వా సాగులో ఎకరానికి 65 బస్తాల అధిక దిగుబడులు**
**సొంత పొలంలో సాధించిన ఫలితాలు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** రైతు బిడ్డగా వ్యవసాయం గురించి, రైతుల కష్టాల గురించి తెలిసిన మంత్రి రామానాయుడు ఆదర్శ రైతుగా నిలిచారు. ఆయన సొంత పొలంలో దాళ్వా వరి సాగులో ఎకరానికి 65 బస్తాలు అధిక దిగుబడులు సాధించారు. అతి తక్కువ పెట్టుబడులతో యాజమాన్య పద్ధతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలతో అధిక దిగుబడులు సాధించినట్లు పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకురాలు అద్దాల పార్వతి, పాలకొల్లు మండల వ్యవసా య అధికారి కే రాజశేఖర్ తెలిపారు. పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరువురు వివరాలను వెల్లడించారు. పాలకొల్లు మండలం ఆగర్తి పాలెం గ్రామంలో మంత్రి రామానాయుడు తన ఆరు ఎకరాల విస్తీర్ణంలో వరి పి ఆర్ 126 సన్న రకం ( గ్రేడ్ ఏ) దాల్వా సాగు చేశారు. ఎకరానికి 65 బస్తాలు చొప్పున ఆరెకరాల్లో 390 బస్తాలు దిగుబడి సాధించారు. అతి తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు పొందారు.ఆయన ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలను తీర్చడంలోనూ, మరోపక్క కీలకమైన జల వనరుల శాఖ మంత్రిగా ఎంత బిజీగా, ఒత్తిడితో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఉండే రెండు రోజుల్లో కొద్దిపాటి సమయం దొరికినప్పుడల్లా పొలం కి వెళ్లి స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. నాట్లు వేయడం దగ్గర నుంచి కలుపు తీయడం, ఎరువులు వేయడం, పురుగుమందులు చల్లడం ఇలా ప్రతి పనిలోనూ వ్యవసాయ కూలీలతో కలిసి మేమేకమయ్యేవారు. పంటకు కావలసిన యాజమాన్య పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సస్య సంరక్షణ చర్యలు తీసుకోవడం వంటివి చేశారు. ఎక్కడ పోల్లు గింజలు లేకుండా ముందు నుంచి జాగ్రత్తలు తీసుకున్నారు. సకాలంలో నారు పోసి నాట్లు వేయడం, ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులు, పురుగులు, తెగుళ్ళు నివారణ చర్యలు, నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు మురుగునీరు బయటికి తీసి పిలక దశలో చేనును ఆరబెట్టడం ద్వారా పైరు,వేర్లకు గాలి వెళ్తురు బాగా తగలడం, అధికంగా పిలకలు మొలవడం వంటివి అధిక దిగుబడులకు సాధ్యమైంది. మరీ ముఖ్యంగా వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ అధిక దిగుబడులతో మంచి ఫలితాలు సాధించారు. ప్రతి రైతు ఈ విధంగా వ్యవసాయంలో ప్రత్యేకమైన శ్రద్ధను కనపరిస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని ఏడీఈ పార్వతి, ఏడి రాజశేఖర్ తెలిపారు. ఆదర్శ రైతుగా నిలిచిన మంత్రి రామా నాయుడును వ్యవసాయ శాఖ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు చెప్పారు.

# అభివృద్ధి ,సమస్యల పరిష్కారంలో గ్రామ కమిటీల పాత్ర కీలకం : ఎమ్మెల్యే చింతమనేని




**పెదవేగి,మేజర్‌న్యూస్ :** ప్రజల పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయిలో ప్రజలకు మరింత చేరువ చేసేలా టిడిపి గ్రామ పార్టీల నియామకం జరగాలని, గ్రామాల అభివృద్ధి , గ్రామ సమస్యల పరిష్కారంలో గ్రామ కమిటీల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.పెదవేగి మండలం జగన్నాథపురంలోని గ్రామంలో గురువారం సాయంత్రం పెదవేగి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, జగన్నాధపురం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, క్లస్టర్ ఇంచార్జ్ మంచినేని శ్రీనివాస్ సహా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీఠికాపుర కళావేదికపై పుస్తకావిష్కరణ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంధాలయం, పురుహూతికా కల్చరల్ అసోసియేషన్, మన ఊరు మన బాధ్యత సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సూర్యారాయ విద్యానంద గ్రంధాలయం పీఠికాపుర కళావేదిక నందు ఆకొండి (ముద్దు)వెంకటలక్ష్మి రచించిన మూడు కవితా సంపుటాలు, వారి తల్లికి అంకితమిచ్చి ఆవిష్కరణ చేశారు. కవన సవ్వడులు, వ్యాసమంజరి, భావనా కుసుమాలు అనే పుస్తకాలు ఆవిష్కరణ సందర్భంగా అనేకమంది కవులు పాల్గొని సమీక్ష చేశారు.ఈ కార్యక్రమం నందు కేవీఎస్ఎస్ ప్రసాద్, వెన్నపు చక్రధరరావు, కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్, తటవర్తి సుబ్బారావు, రేగళ్ల నీలకంఠ శర్మ, అకోండి శివరామకృష్ణ, మరియు ఆకొండి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో 7, 9 తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవమ్మంగి ఏకలవ్య మోడల్ పాఠశాలలో 7 9 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల కొరకు గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ పి ఓ కట్ట సింహాచలం తెలిపారు. ఏడవ తరగతిలో బాలురు 5, బాలికలకు ఒకటి, తొమ్మిదో తరగతిలో ఒక సీటు బాలురకు ఖాళీగా ఉన్నాయని ఈనెల 10లోగా దరఖాస్తులు పాఠశాలలో అందచేయాలన్నారు. ఈ మేరకు రాత పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని మరిన్ని వివరాలకు ఈఎంఆర్ఐ పాఠశాలకు వెళ్లి తెలుసుకోవాలన్నారు.

# ఆక్వా రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి

– జె సి రాహుల్ కుమార్ రెడ్డి



**ఉండి,మేజర్‌న్యూస్ :** ఆక్వా రైతుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికితీసుకువెళ్లడం జరుగుతుంది అని జిల్లాజాయింట్‌కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డిఅన్నారు. గురువారం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యం లో ఉండి మత్స్య పరిశోధన కేంద్రంలో ఆక్వా సాగులో సాంకేతిక అనుకరణలు, యాజమాన్యం పద్ధతులు అంశంపై రైతులకు జరుగుచున్న మూడు రోజులు శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్‌టి.రాహుల్ కుమార్‌రెడ్డిముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతో అధిక ఉత్పత్తులు సాధించవచ్చునని అన్నారు. ఆక్వా సాగులో మంచి క్వాలిటీతో ఉత్పత్తిని పెంపొందించడానికి, రైతులు కొత్త టెక్నాలజీ పద్ధతులను తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మూడు రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆక్వా అంటేనే ముందుగా గుర్తుకు వచ్చేది పశ్చిమ గోదావరి జిల్లా అన్నారు. ఇక్కడ జరిగే సాగు విధానాలను తెలుసుకోవటానికి అనేక ప్రాంతాల నుండి రైతులు రావడం జరుగుతుందని అన్నారు. ఆక్వా రైతులు నూతన సాంకేతిక యంత్రాలను ఉపయోగించి ఉత్పత్తులను పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో 1.33 లక్షల ఎకరాలకు గాను రిజిస్ట్రేషన్ చేసుకున్నవి 49 వేల ఎకరాలు మాత్రమే అని తెలిపారు. ఆక్వా సాగులో టెక్నాలజీ పెంపొందించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. అనంతరం ఆక్వా రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలోజిల్లామత్స్యశాఖ అధికారి నాగ లింగాచారి, డైరెక్టర్ ఫిషరీస్ అభిషేక్ (బీహార్) ఫిషరీస్ యూనివర్సిటీ ఓఎస్‌డి డాక్టర్ సుగుణ,ఎం పేడ ఫీల్డ్ ఆఫీసర్ దుర్గారావు, డాక్టర్ చంద్రశేఖర్,చంద్రశేఖర రావు, శ్రీనివాసరావు, పని ప్రకాష్,ఎఫ్‌డివోలు, విలేజి ఫిషరీస్ అసిస్టెంట్లు, ఆక్వా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ఎబివిపి ర్యాలీ




**భీమవరం,మేజర్‌స్యూస్:** భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఆధ్వర్యంలో భీమవరం ప్రకాశం చౌక్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, భారత సైన్యానికి మద్దతు ప్రకటించారు.ఎబివిపి నాయకులు మాట్లాడుతూ, దేశ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన నిర్ణయాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని, సైనికుల ధైర్యాన్ని యువ తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రజలందరూ ఐక్యంగానిలవాలని పిలుపునిచ్చారు .విద్యార్థులు చేతుల్లో జాతీయ పతాకాలు పట్టుకుని, 'భారత్ మాతాకీ జై', 'పాకిస్తాన్ ముర్దా బాద్' వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్ ఎస్ మధ్య మహేష్ ఎబివిపి విభాగ్ కన్వీనర్ కాగిత డిన్నుచందు, పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ రాయి వెంకట్, పట్టణ ఉపాధ్యక్షులు ప్రశాంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

– పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం అండ

– వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**కుక్కునూర్,మేజర్‌న్యూస్ :** స్థానిక ఎమ్మార్వో కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని పంచాయతీల్లో ఉన్న సమస్యలపై ప్రజల నుండి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వినతి పత్రాలను స్వీకరించారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను ఆయనే స్వయంగా ప్రతి ఒక్కరిని అడిగి తెలుసు కొన్నారు గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ఉన్న అధికారులు పని తీరు ఏ విధంగా ఉందో నిర్లక్ష్యం వహిస్తూ విధుల పట్ల అలసత్వం వహిస్తున్న వారి వివరాలు నేరుగా ఎమ్మెల్యేకి తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. గత ప్రభుత్వం 5ఏళ్ల లో 50లక్షల రూపాయలతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలం లోనే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తూ నియోజకవర్గంలో అభివృద్ధిని ఉరకలు పెట్టిస్తోందన్నారు.ఎన్నికల్లో నిర్వాసితులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నూరుశాతంఅమలుచేసిందని నిర్వాసితులు ముఖాల్లో ఆనందాన్ని నింపిందని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే రోజుల్లో వరదలు వచ్చే నాటికి మీకు చెందాల్సిన ప్యాకేజీ అందించి తరలించే కార్యక్రమాన్ని చేపడతామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. నిర్వాసితుల కుటుంబాలు సుమారు 2944 మందికిగాను 2785 మందికి నష్ట పరిహారం అందిందని మిగిలిన 158కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని వారికి కూడా త్వరలోనే ఆ నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఇటీవలే కాలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి నిర్వాసిత కాలనీలో పర్యటించగా వారు నివసిస్తున్న గృహాలు కూడా నాణ్యత లేకపోవడం గుర్తించామన్నారు.మరల టెండర్లను పిలిచి నిర్వాసితులను పునర్నిర్మానాలు చేపట్టి వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరామన్నారు. పోలవరం నిర్వాసితుల కుటుంబాలను ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడూ కూడాగుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు.

**– అధికారులు స్థానికంగా నివసించాలి–**కుక్కునూరు మండల కేంద్రంలో జరిగిన ఎన్డీఏ కూటమి నాయకులు సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాల రాజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రంలో నివాసం ఉండాలని కోరారు. మండల పరిధిలో నివసించకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతు న్నారని. పరిపాలనా సౌలభ్యానికి ఆటంకం కలుగుతోందని పలువురు ప్రజలు ఆయన వద్దకు వచ్చి మండలలోని అధికారులపై ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నటువంటి అధికారులందరూ ఆయా ప్రాంతాల్లోనే నివాసం ఉండేటట్లు చూసు కోవాలని కోరారు. అధికారులు అందుబాటులో లేరని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు చేపట్టడానికి ఒక నిమిషం కూడా ఆలోచించనని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, కుక్కునూరు జనసేన మండల పార్టీ ప్రెసిడెంట్ ములిసేట్టి యుగంధర్, వేలేరుపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ గణేశుల ఆదినారా యణ. బిజెపి మండల పార్టీ ప్రెసిడెంట్ తూము వెంకన్న, టిడిపి మండల ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, కూటమి నాయకులు మంత్రి గోపాలకృష్ణ, వెంకన్న బాబు, సాంద్ర రవి ప్రసాద్, చల్లా కోటి,గాడిద వెంకటేశ్వర్లు, మద్దుల రాఘవ, ఆవుల శ్రీనివాస్, అమరవరపు సాయి, పొదిళ్ల ధనస్వామి, పరిటాల గణేష్, కుంజ భద్రం, సత్యనారాయణ, నరేంద్ర రాజు, పిచ్చుక హరిబాబు, రామకృష్ణ, గంజి రాంబాబు తదితర కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు 'పాక'ను కలిసిన బిజెపి నేత పులపర్తి



**భీమవరం, నర్సాపురం, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నుండి నూతనముగా రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన పాక సత్యనారాయణని బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు, మర్యాద పూర్వకముగా కలిశారు.గురువారం భీమవరంలోని పాక నివాసములో పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈకార్యక్ర మంలో మారంపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

## హిందూధర్మ పరిరక్షణకు మేము సైతం.. రాష్ట్ర విప్ బొలిశెట్టి

– ఆలయ నిర్మాణానికి రూ.15 వేలు విరాళం.



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం నియోజకవర్గం రూరల్ లింగరాయుడు గూడెం గ్రామం నందు సోమలమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. బొలిశెట్టి శ్రీనివాస్ వేద, పండితుల వేదమంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు నేను సైతం సిద్ధంగా ఉన్నామంటూ లింగరా యుడు గూడెం గ్రామ ప్రజలు, గుడి నిర్మాణానికి సహాయ సహకా రాలు అందించిన దాతలు నిరూపించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం సహాయార్థం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రూ పదిహేను రూ. 15 వేల ను అందించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భారీ అన్న సమారాధనను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు అంతర్వేది నరసన్న, మైనం వెంకట్రావు, కాసాని రాంబాబు, ఎలుగంటి రాంబాబు, సిద్ధ వీరన్న, అడ్డగర్ల సురేష్, చాపల రమేష్, నల్లగంచి రాంబాబు, పిడుగు రామ్మోహన్ బ్రదర్, మద్దాల మణికుమార్, ముఖేష్, గ్రామస్తులుకూటమినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో చిత్రలేఖనంపై శిక్షణ



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖా గ్రంధా లయం నందు వేసవి జ్ఞాన తరగ తులలో భాగంగా గురువారం కథలుగురించి వివరించడం జరిగింది. రవీంద్రనాథ్ ఠాగూర్ జీవిత చరిత్ర, తాతయ్య కథలు ,నీతి కథలు, జంతు ప్రపంచం ,పరమానంద శిష్యులు మొద లైనవి చదివించడం జరిగింది. చదవడం నాకిష్టం కార్యక్రమం జరిగింది.రిసోర్స్ పర్సన్ శాస్త్రవేత్త సుబ్బారావు పాల్గొని ఇంటర్నే షనల్ రెడ్ క్రాస్ డే సందర్భంగా రెడ్ క్రాస్ గురించి పిల్లలకు వివరించారు.1864 మే 8న రెడ్ క్రాస్ సంస్థ స్థాపించబడింది దేశ విదేశాల్లో రెడ్ క్రాస్ సేవలు వినియో గించబడుతున్నాయి. ముఖ్యంగా మానవతవాదాన్ని మానవుల జీవితాలను ఆరోగ్యాలను కాపాడటానికి ప్రథమ చికిత్స, వైద్యశాల లు స్థాపించడం,రక్తం సేకరించడం మొదలైన సేవలు నిర్వహి స్తారని తెలిపారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మదినం సందర్భంగా వారి జీవిత చరిత్ర గురించి వివరించారు .సిహెచ్ శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారు. ఇంగ్లీష్ భాష ఉచ్చం ణ, సి లబుల్స్ ,వకాబులరీ గురించి వివరిం చారు.చిత్రలేఖనంలో బేసిక్స్ గురించి,వేమన పద్య శతకాలు వివరించారు. రిసోర్స్ పర్సన్ రావి కృపారావు, డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్,డింపుల్ జైన్ పిల్లలకు ఫ్యాషన్ టెక్నాలజీ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూర్యం బాబు, గెల్లీ శ్రీనివాస్ ,డింపుల్ జై న్ , రాజేంద్ర జువెలర్స్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి పర్యవేక్షించారు.